క్లుప్తంగా

శింగరకొండ దర్శిని



అద్దంకి: శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, పుష్య మాసం, శ్రవణా నక్షత్రం, చతుర్థశి తిథి సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజలు చేస్తారని దేవస్థాన ఏసీ సుభద్ర గురువారం తెలిపారు. ఉదయం బిందె తీర్థం. మధ్యాహ్నం 1.00 గంట నుంచి 1.30 గంట వరకు పంచహారతుల పూజ నిర్వహిస్తారు. రాత్రి 7 గంటల నుంచి 7.45 గంటల వరకు జరిగే ప్రదోషకాలార్చన అనంతరం ఆలయం మూసివేస్తారు.

నేడు కారంచేడులో వైఎస్సార్ ఆసరా

కారంచేడు: రాష్ట్రంలో మహిళలకు ఇచ్చిన వాగ్దానాల్లో భాగంగా సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంకల్పించిన వైఎస్సార్ ఆసరా కార్యక్రమాన్ని శుక్రవారం కారంచేడులో నిర్వహించనున్నట్లు వైఎస్సార్ క్రాంతి పథం ఏపీఎం మధుసూదనరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రం కారంచేడు డాక్టర్ రామానాయుడు స్టేడియంలో ఉదయం 10 గంటల నుంచి ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు అధ్యక్షతన నిర్వహించే కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పర్చూరు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఆమంచి కృష్ణమోహన్ హాజరవుతారాన్నరు. కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు, లబ్ధిదారులు పెద్ద ఎత్తున హాజరు కావాలని ఆయన కోరారు.

11న నాన్ మెడలిస్ట్ బ్యాడ్మింటన్ పోటీలు

చీరాల రూరల్: కారుణ్య సేవాసమితి ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయిలో ఈనెల 11న కొత్తపేటలోని రావి జయలక్ష్మి, సుబ్బారాయుడు ఇండోర్ స్టేడియంలో నాన్ మెడలిస్ట్ షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించనున్నట్లు పోటీల నిర్వాహకులు ఆజాద్, దేవరాజు, చైతన్య, ఎంఆర్, శరత్‌లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలలో గెలుపొందిన క్రీడా జట్లకు నగదు బహుమతులు అందించనున్నట్లు చెప్పారు. ఆసక్తి కలిగిన జట్లు ఈనెల 10వ తేదీలోగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని వారు సూచించారు. వివరాలకు 89855 07271 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని వారు కోరారు.

ప్రతి నెలా శివనామ ఏకాహం



కొత్తపాలెంలో శివనామ ఏకాహం నిర్వహిస్తున్న భక్తులు

పర్చూరు (చినగంజాం): మండలంలోని కొత్తపాలెంలో వేంచేసి ఉన్న గాయత్రి అమ్మవారి మందిరంలో ప్రతి నెలా మాసశివరాత్రి సందర్భంగా శివనామ ఏకాహం నిర్వహిస్తున్నట్లు గాయత్రి శక్తిపీఠం నిర్వాహకులు తెలియజేశారు. ఈక్రతువును 2023 సెప్టెంబర్‌లో మొదలు పెట్టి 24 నెలలు పాటు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వివిధ గ్రామాల నుంచి భక్త సమాజం వారు పాల్గొంటున్నట్లు వారు వివరించారు. శివనామ ఏకాహం అనంతరం రెండో రోజు గాయత్రి మంత్రాన్ని జరిపించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా వారు కోరారు.

నేడు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

కారంచేడు: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం డీ వార్మింగ్ డేను నిర్వహించనున్నట్లు స్వర్ణ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ షాలినీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం మండలంలోని స్వర్ణ పీహెచ్‌సీ పరిధిలోని అన్ని ప్రభుత్వం, ఎయిడెడ్ పాఠశాలల్లోని విద్యార్థులకు నులిపురుగుల నివారణకు ప్రభుత్వం ఉచితంగా అందించే మాత్రలను మింగించే కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఈమాత్రల పంపిణీ కార్యక్రమంలో వైద్య సిబ్బందికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సహకరించాలని ఆమె కోరారు.

సంపద కేంద్రాలకు స్థలాలు కేటాయించాలి

బల్లికురవ: జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా చెత్తనుంచి సంపద కేంద్రాల స్థలాలను కేటాయించాలని ఎంపీడీవో హనుమారెడ్డి కోరారు. మండలంలోని 21 గ్రామ పంచాయతీలో 17 గ్రామ పంచాయతీలో మాత్రమే చెత్తనుంచి సంపద కేంద్రాల నిర్మాణం జరిగిందన్నారు. బల్లికురవ, చెన్నుపల్లి, వల్లాపల్లి, కూకట్లపల్లి గ్రామ పంచాయతీలో చెత్తనుంచి సంపద కేంద్రాలు లేనందున క్లాప్ మిత్రాలు వ్యర్థాలు ఎక్కపడితే అక్కడ పడవేస్తున్నారని రెవెన్యూశాఖ అధికారులు స్థలాలు కేటాయించాలని ఎంపీడీవో వివరించారు.

ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించాలి

- సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా
- ఎన్నికల ఆర్వో, చీరాల ఆర్డీవో సూర్యానారాయణరెడ్డి



చినగంజాంలో అధికారులకు సూచనలిస్తున్న తహసీల్దార్ ఫణీంద్రబాబు



చీరాలలో ఎన్నికల విధులపై సెక్టోరియల్ అధికారులకు సూచనలందిస్తున్న ఆర్వో సూర్యనారాయణరెడ్డి

చీరాల టౌన్: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణలో సక్రమంగా జరిపించేలా అన్ని శాఖల సెక్టోరియల్ అధికారులు ప్రణాళికాబద్ధంగా విధులు నిర్వహించాలని చీరాల నియోజకవర్గ ఎన్నికల అధికారి, ఆర్డీవో జి.సూర్యనారాయణరెడ్డి సూచించారు. గురువారం మున్సిపల్ కౌన్సిల్ హాలులో నియోజకవర్గ పరిధిలో ఎన్నికలకు సెక్టోరియల్ అధికారులుగా నియమించిన బృందాలతో ఎన్నికలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆర్వో మాట్లాడుతూ ఎన్నికల విధుల కోసం నియమించిన సెక్టోరియల్ అధికారులు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల పనితీరు, వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. సెక్టోరియల్ అధికారి పరిధిలో సమస్యాత్మక గ్రామాలు, వార్డుల్లోని పరిస్థితులు గుర్తించి నివేదికలు అందించాలన్నారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక గ్రామాలు, వార్డులను గుర్తిస్తే ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పోలీసు బందోబస్తు, లైవ్ వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతీ ఒక్కరూ తమకు కేటాయించిన విధులు సమన్వయంతో పనిచేయడం వలన ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించగలుగుతామన్నారు. సెక్టోరియల్ అధికారి, పోలీసు సిబ్బంది విధిగా అందుబాటులో ఉండి ఎన్నికల విధులు నిర్వహించాలన్నారు. పోలీసు బందోబస్తు ఏర్పాట్లు, ఎంఎంసీ బృందాలు, నిఘా బృందాలు అన్నీ అప్రమత్తంగా పనిచేయాలన్నారు. గత ఎన్నికల్లో అల్లర్లు, గొడవలు చేసిన వ్యక్తులు, నేర చరిత్ర కలిగిన వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. సమావేశంలో ఏఈఆర్వోలు తహశీల్దార్ కె.నాసరయ్య, మున్సిపల్ కమిషనర్ విజయ్‌సారథి, పీఆర్ డీఈ శేషయ్య, డ్రైనేజీ డీఈ సుబ్బారావు, ఏడీఏ ఎఫ్రాయం, హౌసింగ్ డీఈ గోవిందరెడ్డి, మున్సిపల్ డీఈ ఐసయ్య, సీఐలు పి.శేషగిరిరావు, ఎస్.సత్యనారాయణ, జి.సోమశేఖర్, ఎస్సైలు శివకుమార్, సురేష్, తదితరులు ఉన్నారు.

చినగంజాం: పోలింగ్ సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు సద్ధంగా ఉండాలని తహశీల్దార్ ఫణీంద్రబాబు సూచించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఆయన అధికారులతో సమావేశం నిర్వహించారు. సెక్టార్ ఆఫీసర్‌లు ప్రతి నిత్యం పోలింగ్ స్టేషన్‌లను సందర్శించి అక్కడి వసతులు వాటి ఏర్పాటుకు సంబంధించి తీసుకుంటున్న చర్యలు గురించి నివేదికలను అందజేయాలని తెలియజేశారు. కార్యక్రమలో డీటీ సుబ్బారావు, రీసర్వే డీటీ దాసరి శ్రీకాంత్, సెక్టార్ అధికారులు, బీఎల్వోలు పాల్గొన్నారు.



పార్టీ శ్రేణులతో సమన్వయకర్త చిన హనిమిరెడ్డి

పార్టీ విజయానికి సహకరించాలి

మేదరమెట్ల: పార్టీ విజయానికి సహకరించాలని అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త పానెం చిన హనిమిరెడ్డి అన్నారు. గురువారం కొరిశపాడు మండలంలోని రావినూతల గ్రామంలోని పార్టీ శ్రేణులను, గ్రామస్తులతో కలిసిన ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా హనిమిరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఉన్న చిన్నపాటి వివాదాలను పక్కన పెట్టి తిరిగి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని గెలిపించుకోవడంతో పాటు అద్దంకిలో వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేసేందుకు గ్రామస్తులు సహకరించాలని కోరారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందచేస్తున్న జగనన్నకు అందరం మద్దతుగా నిలవాలన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరం సిద్ధంగా ఉందాం అన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు దామా సుబ్బారావు, సర్పంచ్ చాట్ల విజయవీణ, పాలేరు శ్రీనివాసరావు, రామినేని సుబ్బారావు, కారుసాల బసవేశ్వరరావు, ఆర్.హనుమంతరావు, ఎస్సీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. దైవాలరావూరులో ముత్తవరపు కొండయ్య, గ్రామస్తులతో సమావేశం అయ్యారు.



దైవాలరావూరు నాయకులతో హనిమిరెడ్డి

అన్ని వర్గాలను ఆకట్టుకుంటున్న యాత్ర-2



యాత్ర-2 సినిమాను వీక్షిస్తున్న సమన్వయకర్త వెంకటేష్



అద్దంకిలో హౌస్‌ఫుల్ అయిన థియేటర్



సందడి చేస్తున్న యువకులు

- యాత్ర-2 సినిమాను వీక్షించిన కరణం వెంకటేష్
- సందడి చేసిన వైఎస్సార్ సీపీ నాయకులు

చీరాల అర్బన్: దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి తనయుడు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా సంకల్పయాత్ర నేపథ్యంలో చిత్రీకరించిన యాత్ర-2 సినిమా గురువారం విడుదలైంది. ఈ సందర్భంగా గురువారం సాయంత్రం పట్టణంలోని శాంతి థియేటర్‌లో చీరాల నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త కరణం వెంకటేష్ నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సినిమాను వీక్షించారు. అయన వెంట మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వరికూటి అమృతపాణి, పార్టీ పట్టణ అధ్యక్షులు-2 గుంటూరు మాధవరావు, పార్టీ నాయకులు దామర్ల శ్రీకృష్ణ, బండారు జ్వాలా నరసింహం, షేక్ సుభాని, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు షేక్ కబీర్, పైడి రాజేష్, జి.సుధీర్, బండికళ్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ అభిమానులతో థియేటర్ హౌస్‌ఫుల్

అద్దంకి: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి మరణం, మరణానంతర పరిణామాలు, తరువాత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సీఎం అయ్యేంతవరకు తీసిన యాత్ర-2 సినిమాను సమాన్య ప్రజలను ఆకట్టుకుంది. ఈ సినిమాను పట్టణంలోని సత్యనారాయణ కళామందిర్‌లో ప్రదర్శించగా, సామాన్య ప్రజలతోపాటు వైఎస్సార్ అభిమానులు అధిక సంఖ్యలో సినిమాను చూశారు. దాంతో థియేటర్ హౌస్ ఫుల్ అయింది. థియేటర్ బయటా వైఎస్సార్ సీపీ అభిమానులు సందడి చేశారు. మొత్తం మీద ఒక్క వైఎస్సార్ అభిమానులు, వైఎస్సార్ సీపీ శ్రేణులే కాకుండా సామాన్య ప్రజలు సైతం సినిమా చూసి బాగుందన్నారు. వాస్తవాలు ప్రజలకు కళ్లకు కట్టినట్లు తీశారని అభిప్రాయం వ్యక్తం చేశారు.

పరిసరాల శుభ్రతతోనే వ్యాధులు దూరం



రోటరీ అధ్యక్షుడు సాంబశివరావు



సమావేశంలో మాట్లాడుతున్న ఈఓపీఆర్డీ శ్రీనివాసరావు

యద్దనపూడి: పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించటం ద్వారా వ్యాధులకు దూరంగా ఉండొచ్చని మార్టూరు రోటరీ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు తాళ్లూరి సాంబశివరావు అన్నారు. గురువారం మండలంలోని పూనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రోటరీక్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆరోగ్య సూత్రాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థి స్థాయి నుంచే వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ పరిసరాల పరిశుభ్రతపై కూడా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి మద్దుమాల కోటేశ్వరావు, కోశాధికారి చెరుకూరి నాగేశ్వరావు, ప్రధానోపాధ్యాయులు ఏఎమ్ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన పారిశుద్ధ్యానికి కృషిచేయాలి

గ్రామాల్లో మెరుగైన పారిశుద్ధ్యం కల్పించేలా అధికారులు కృషి చేయాలని ఈఓపీఆర్డీ శ్రీనివాసరావు సూచించారు. గురువారం ఐటీసీ బంగారు భవిష్యత్, సెర్ప్ సంస్థ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో పారిశుద్ధ్య నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలపై అన్ని గ్రామాల కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో సెర్ప్ సీఈఓ ఎస్ బుజ్జి వ్యర్థాల సేకరణ, తడిపొడి చెత్త విభజనపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సెర్ప్ సీఈవో సతీష్, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర సస్యరక్షణతో అధిక దిగుబడులు



మాట్లాడుతున్న శాస్త్రవేత్త వీరబాబు

వేటపాలెం: రైతులు పంటల సాగులో సమగ్ర సస్యరక్షణలు చేపట్టడం వల్ల చీడపీడల నివారణతో పాటు అధిక దిగుబడులు సాధించుకోవ్చని వ్యవసాయ శాస్త్రవేత్త వీరబాబు సూచించారు. గురువారం మండలంలోని కొత్తపేట రైతుభరోసా కేంద్రం వద్ద సెంట్రల్ ఇంటిగ్రేటెడ్ మేనేజ్‌మెంట్ సెంటర్ వారిచే రైతులకు పంటల సాగుపై శిక్షణ నిర్వహించారు. చీడపీడల నివారణ, వేరుశనగ, మొక్కజొన్న పంటల సాగు మెలుకువల గూర్చి వివరించారు. పురుగు మందుల వాడకం, రసాయన ఎరువుల వాడకం గురించి అవగాహన కల్పించారు. పంటల్లో మిత్ర పురుగులు, శత్రుపురుగుల ఏవిధంగా ఉంటాయనే దానిపై వివరించారు. ట్రైకోగ్రామ్ కార్డులు వాడటం వలన పొగాకు లద్దె పురుగులను నివారించవచ్చని చెప్పారు. ఆరుతడి పంటలు రకాలు, అధిక దిగుబడినిచ్చే వంగడాలు గూర్చి వివరించారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందించే పథకాలను వివరించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త దక్షిణామూర్తి, జిల్లా సలహా కోఆర్డినటర్ ఓబయ్య, ఏడీఏ ఎఫ్రాయం, ఏఓ ఐ కాశీవిశ్వనాథ్, వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

సొసైటీలతో రైతులకు ఉపయోగం



నూతన పాలక మండలి సభ్యులకు ధ్రువీకరణ పత్రం అందిస్తున్న నరసింహారెడ్డి

జే.పంగులూరు: మండల పరిధిలోని ముప్పవరం గ్రామంలో గల జాగర్లమూడివారిపాలెం పీఏసీఎస్ (సొసైటీ) నూతన అధ్యక్షురాలిగా జాగర్లమూడి వెంకటరత్నం గురువారం బాధ్యతలు స్వీకరించారు. జనవరి 30 నాటికి గతంలో ఉన్న అధ్యక్షులకు పదవీ కాలం ముగిసింది. సంఘానికి నూతన పాలకవర్గంలో సంఘ అధ్యక్షుడిగా జాగర్లమూడి వెంకటరత్నం, పూసల హనుమంతురావు, బండి ఓబుల్‌రెడ్డి డైరెక్టర్లుగా నియమితులయ్యారు. గురువారం జరిగిన నూతన పాలక వర్గం ప్రమాణ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వైఎస్సార్ సీపీ నాయకుడు పానెం నరసింహారెడ్డి, పానెం శ్రీనివాసరెడ్డి హజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన కార్యవర్గం రైతులకు ఎప్పుడు అందుబాటు ఉంటూ, సొసైటీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. సొసైటీ బాగుంటే రైతులు బాగుంటారన్నారు. కార్యక్రమంలో ముప్పవరం ఎంపీటీసీ సభ్యుడు పూసల గంగాధర్, సర్పంచ్ రైతు సాంబశివరావు, మండల వైఎస్సార్ సీపీ రైతు సంఘం నాయకులు తోట రామాంజినేయలు, ముచ్చు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అక్రమ విద్యుత్ వాడకం నేరం



విజిలెన్స్ బృందాలతో మాట్లాడుతున్న ఈఈ మస్తాన్‌రావు

అద్దంకి: అక్రమ విద్యుత్ వాడకం నేరమని విద్యుత్ శాఖ అద్దంకి డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు ఎస్ మస్తాన్‌రావు చెప్పారు. గురువారం అద్దంకి డివిజన్ పరిధిలోని కొరిశపాడు మండలంలో విద్యుత్‌శాఖ విజిలెన్స్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించి అక్రమ విద్యుత్ వాడకంపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు కొరిశపాడు మండలంలోని 12 గ్రామాల్లో 56 మంది విద్యుత్, విజిలెన్స్ సిబ్బంది కలిసి దాడులు నిర్వహించారు. ఈదాడుల్లో దొంగతనంగా విద్యుత్ వాడుతున్న ఒకరిపై కేసు నమోదు చేసి ఒక రూ.1 లక్ష అపరాధ సురం విధించారు. బ్లాక్ బిల్లింగ్ కేసులు రెండింటిని గుర్తించి మరో రూ.1 లక్ష, అదనపు లోడు వాడుతున్నో 64 సర్వీసులు గుర్తించి రూ.3.84 లక్షలు, శాంక్షనేతర కేటగిరీలో వాడుతున్న నాలుగురిని గుర్తించి రూ.80 వేలు జరిమానా విధించినట్లు తెలిపారు. మొత్తం 71 కేసులకు గాను రూ.5.84 లక్షలు అపరాధ రుసుం విధించినట్లు తెలిపారు. దాడుల కార్యక్రమంలో ఈఈతో పాటు అద్దంకి, మార్టూరు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు సత్యానారాయణ, సురేంద్రబాబు, డివిజన్ పరిధిలోని అసిస్టెంట్లు ఇంజినీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

స్కూటీ అదుపుతప్పి వ్యక్తికి గాయాలు

మార్టూరు: ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఓ వ్యక్తి బైకు అదుపుతప్పి గాయపడిన ఘటన జాతీయ రహదారిపై కోలలపూడి సమీపంలో గురువారం సాయంత్రం జరిగింది. 108 సిబ్బంది వివరాలు మేరకు.. నరసరావుపేటకు చెందిన విజయభాస్కర రెడ్డి అద్దంకి నుంచి నరసరావుపేటకు స్కూటీపై వెళ్తున్నారు. కోలలపూడి సమీపంలో విజయభాస్కరరెడ్డికి కళ్లు తిరగడంతో స్కూటీ అదుపుతప్పి రోడ్డు పక్కన పడిపోయాడు. స్థానికుల సమాచారంతో 108 సిబ్బంది క్షతగాత్రుడిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తరలించారు.

రోడ్డు భద్రతా చర్యలతో ప్రమాదాల నివారణ



ర్యాలీ నిర్వహిస్తున్న ఆర్టీసీ సిబ్బంది

అద్దంకి రూరల్: ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా చర్యలు పాటించాలని అద్దంకి డిపో అసిస్టెంట్ మేనేజర్ మహబూబీ అన్నారు. గురువారం రోడ్డుభద్రతా మాసోత్సవాల్లో భాగంగా పాఠశాల విద్యార్థులతో కలిసి డిపో సిబ్బంది అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు నిబంధనలు పాటించాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చట్టరీత్యా నేరమన్నారు. నింబంధనలు పాటిస్తూ సురక్షితంగా గమ్యాలను చేరాలన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ డిపో సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మాస శివరాత్రికి ప్రత్యేక అభిషేకాలు



కాశీనాథునికి అభిషేకం చేస్తున్న అర్చకుడు

ఒంగోలు మెట్రో: ప్రతి మాసంలో అమావాస్య ముందు వచ్చే చతుర్దశిని మాస శివరాత్రిగా భక్తులు జరుపుకుంటారు. గురువారం స్థానిక కేశవస్వామిపేటలోని కాశీ విశ్వేశ్వరస్వామి దేవస్థానంలో, లాయర్‌పేట షిరిడీ సాయిబాబా మందిరంలో వెలసిన మరకత శివలింగానికి, అంజయ్య రోడ్డులోని పార్వతీ సమేత కాశీవిశ్వేశ్వరుని ఆలయంలో, సంతపేట సాయిబాబా మందిరంలో కాశీవిశ్వేశ్వరునికి, రంగారాయుడు చెరువు దగ్గరున్న అరుణాచలేశ్వరస్వామికి, మంగమూరు రోడ్డులోని గాంధీనగర్ మూడో లైన్లో సీతా రామలింగేశ్వరస్వామి ఆలయంలో, పేర్నమిట్ట ఎడ్లూరు డొంకలో కాశీవిశ్వనాథుని ఆలయంలో అర్చకస్వామి రాము శర్మ ప్రదోషకాలంలో నమ్మక చమకాలతో రుద్రాభిషేకం నిర్వహించారు. స్వామివారిని వివిధ రకాల పూలతో చక్కగా పుష్పాలంకరణ చేసి కాశీనాథునికి మంగళ హారతులతో భక్తులకు దివ్యదర్శన భాగ్యం కల్పించారు. కార్యక్రమంలో స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి ఆశీర్వచనం తీసుకున్నారు.

వృద్ధాశ్రమానికి చేయూత

ఒంగోలు మెట్రో: వాసవీ క్లబ్ పూర్వ రీజియన్ చైర్మన్ తుమ్మపూడి బుచ్చిబాబు భార్య తుమ్మపూడి శేషకుమారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని వాసవీ క్లబ్ కేసీజీఎఫ్ యూత్ ఆధ్వర్యంలో స్థానిక వీఐపీ రోడ్డులో ఉషోదయ వృద్ధాశ్రమ మాతృ మూర్తులకు గురువారం నిత్యావసరాలు అందించారు. ఆశ్రమ నిర్వహణకు కొంత ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు కూనల శ్రీనివాసరావు మాట్లాడుతూ వాసవీ క్లబ్స్ ద్వారా విలువైన కార్యక్రమాలను సంవత్సరం పొడవునా వివిధ సందర్భాలను పురస్కరించుకుని నిర్వహిస్తున్నామని తెలిపారు. దాత తుమ్మపూడి బుచ్చిబాబు మాట్లాడుతూ వాసవీ సంస్థలు సామాజిక సేవా రంగంలో అగ్రగామిగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ జిల్లా అధికారులైన రీజియన్ చైర్మన్ రంగస్వామి, సెక్రటరీ ఎ.సత్యం, జోన్ చైర్మన్ నూకల శ్రీనివాసరావు, చలువాది సత్యనారాయణ, చలువాది బాలసుబ్రహ్మణ్యం, గాధంశెట్టి సాయి సతీష్, చీదెళ్ల వేంకట ప్రసాదు, అరవిందలక్ష్మి, కవితరాణి, దుర్గా భవాని, సౌందర్య క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

Paper Publication
(Substituted Service)
FORM NO.14
[See Regulation 33 (2)]

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Narayana Bhavanam, Sai Baba Street,
Daba Gardens, Visakhapatnam - 530020

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)
R.P.No.404 of 2020 in OA No.563 of 2019
Union Bank of India (e-Andhra Bank), Main Branch, Prakasam District
Versus
Mr. Nallamilli Vijaya Kumar & others

To
(CD 1) Mr Nallimilli Vijaya Kumar, S/o Sri Venkateswarlu, D.No.1-8-73, Vasavi Nagar, Kandukur, Prakasam District.
(CD 2) Mrs Nallimilli Venkata Sujatha, W/o Sri Vijaya Kumar, D.No.1-8-73, Vasavi Nagar, Kandukur, Prakasam District.
(CD 3) Mr Maddala Rajaneesh, S/o Sri Lakshminarayana, D.No.15-4-15, Besides Vinayaka Temple, Peda Bazar, Kandukur, Prakasam District.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL VISHAKHAPATNAM OA/563/2019 an amount of Rs.15,99,704.82/- (Rupees Fifteen Lakhs Ninety Nine Thousand Seven Hundred and Four Paisa Eighty Two Only) along with pendentellite and future interest @ 9.50% per annum with monthly rests from 01-06-2019 till realization and costs has become due against you (Jointly and severally / Fully / Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on 13/02/2024 at 10:30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay : -
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.
Given under my hand and the seal of the Tribunal, on this date: 02/01/2024
(B.N.S.V.S.K.BANGARRAJU)
Recovery Officer

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 25431
చీరాల డివిజన్
90101 55593 (చీరాల)
Office mail : sakshiongads@gmail.com